నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

ఆదివారం 19 నవంబర్ 2023 SUNDAY, NOVEMBER 19, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12

# బీఆర్ఎస్‌లోకి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి

**మంత్రి, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో చేరిక**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లో మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో శనివారం గులాబీ కండువా కప్పుకొన్నారు. చేరిక కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జొన్నలగడ్డ రంగారెడ్డి ఉన్నారు.

*– మిర్యాలగూడ, నవంబర్ 18*




మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు తదితరులు

# రైతు భూమిపై కాంగ్రెస్ కుట్రలు

**భూమాత పేరుతో అసలుకే ఎసరు తెచ్చేయత్నం**



**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని, దాని స్థానంలో భూ మాత తెచ్చి పట్టాదారు, కౌలుదారు కాలం పొందు పరుస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అంటున్నారు.** అంటే ఇప్పుడున్న ధరణితో కాంగ్రెస్ నేతలకు గిట్టుబాటు కాదన్న ధోరణిని ఆయన చెప్పకనే చెప్పినట్లుగా స్పష్టమవుతున్నది. తాము అధికారంలోకి వస్తే ఏం లాభమన్న రీతిలో కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తున్నట్లు అర్థమవుతున్నది. అందుకే పాతకాలం నాటి పటేల్, పట్వారీ వ్యవస్థ వైపు మొగ్గు చూపుతూ దానికి భూమాత అన్న పేరు తగిలించాలని యోచిస్తున్నారు. భూముల విలువలు లక్షల నుంచి కోట్లకు చేరుతున్న తరుణంలో తిరిగి పట్టాదారు పాసు పుస్తకాల్లో పట్టాదారు కాలంతోపాటు అనుభవదారు లేదా కౌలుదారు కాలం ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూడడంపై రైతులు మండిపడుతున్నారు. ఏడాది, రెండేండ్లు కౌలుకు ఇచ్చినంత మాత్రాన కౌలు రైతుల పేర్లు పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎలా చేరుస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమిని కౌలుకు ఎవరూ ఇవ్వని పరిస్థితులు రావడం తథ్యమని, ఇదే జరిగితే చిన్న, సన్న కారు రైతుల ఉనికికే ప్రమాదం పొంచి ఉన్నదని క్షేత్రస్థాయి పరిస్థితులు వెల్లడిస్తున్నాయి.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*

- పట్టాదారు పాస్ పుస్తకాల్లో మళ్లీ అనుభవదారు కాలమ్ పెడుతారట
- పట్టాదారుల భూములపై కౌలు హక్కులకు కుయుక్తులు
- లక్షలు, కోట్లల్లో ధర పలుకుతున్న భూములు
- కాంగ్రెస్ నేతల మాటలపై రైతుల ఆగ్రహం
- ధరణితోనే నిశ్చింతగా ఉన్నామంటున్న అన్నదాతలు

6లో..

# రాజకీయాలకే కలంకం రాజగోపాల్‌రెడ్డి



కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భాష అసహ్యంగా ఉన్నదని, తెలంగాణ ఉద్యమకారులను కించపరిచేలా మాట్లాడడం తగదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ అన్నారు. సూర్యాపేటలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. దళిత ఎమ్మెల్యే అయిన చిరుమర్తి లింగయ్య, మంత్రి జగదీశ్‌రెడ్డిపై అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిందన్న రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో కౌంట్‌లెస్ అని మండిపడ్డారు. జీవితమంతా బ్రోకర్ పనులు చేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ జోకర్ పనులను బంద్ చేయాలన్నారు. మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్‌కు మతిభ్రమించిన రాజగోపాల్‌రెడ్డి పిచ్చివాడిలా రోడ్లపై తిరుగుతున్నాడని విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డి వంటి మానసిక రోగిని భరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి హ్యాట్సాఫ్ అన్నారు.

*– సూర్యాపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*

- ఉద్యమకారులను అవమానించే రీతిలో ఆయన వ్యాఖ్యలు
- ఉద్యమకారుడైన మంత్రి జగదీశ్‌రెడ్డి, దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం
- మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్‌కు మతిభ్రమించి మాట్లాడుతుండు
- కోమటిరెడ్డి బ్రదర్స్ టికెట్లు ఇస్తామని కోట్లు దండుకున్నది నిజం కాదా
- ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

10లో..

# 'సారీ'తో సరి..

**తెలంగాణ అమరులను అగౌరవ పరిచిన చిదంబరం**



తెలంగాణ ఉద్యమం అంటేనే ఒళ్లు గగుర్పొడిచే సంఘటనలు గుర్తొస్తాయి. పోరాట స్ఫూర్తిని తలుచుకుంటే రోమాలు నిక్కపొడుచుకుంటాయి. చిన్న పిల్లల నుంచి పండు ముసలోళ్ల వరకు ఉద్యమంలో కాలుమోపి కదంతొక్కారు. తెలంగాణే శ్వాసగా, ఆశగా బతికారు. నాటి పార్టీల తీరు, సమైక్య నాయకుల వ్యవహారంతో వందల మంది ఆత్మబలిదానాలకు పాల్పడ్డారు. తమ ఆత్మార్పణంతో అయినా కాంగ్రెస్ చలించి తెలంగాణ ఇస్తుందని ప్రాణ త్యాగం చేశారు. ఇలా ఎంతో మంది అసువులు బాశారు. కానీ అమరుల త్యాగాలను కాంగ్రెస్ నేత చిదంబరం చిన్నదిగా కొట్టిపారేశారు. ఏదో మొక్కుబడిగా సారీతో సరిపెట్టారు. దీనిపై అమరుల కుటుంబ సభ్యులు భగ్గుమంటున్నారు. అమరులను అగౌరవపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

*– సూర్యాపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*

- పదేండ్ల తర్వాత ఎన్నికల్లో ఓట్ల కోసం చిల్లర మాటలు
- ఉద్యమాలంటే కొందరు పోతారట.. కేంద్రానిది బాధ్యత కాదట
- కాంగ్రెస్ నేతపై అమరుల కుటుంబ సభ్యుల ఆగ్రహం
- నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కాలయాపన చేసిందే కాంగ్రెస్..
- ఆంధ్రా లాబీకి తలొగ్గి పదేండ్ల పాటు నాన్చివేత
- బలిదానాలతోనైనా రాష్ట్రం వస్తుందని వందల మంది ఆత్మార్పణం
- ఎందరో తల్లులకు కడుపు కోత మిగిల్చిన కపట కాంగ్రెస్
- నాడు హస్తం పార్టీ తీరుతోనే యువత, విద్యార్థుల ఆత్మ బలిదానాలు

7లో..